తెలంగాణ
# ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ | బుధవారం | 15 - 04 - 2026 | ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి | పేజీలు : 1

# మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

## ఆలేరు సీఐ యాలాద్రి




**ప్రజావారధి/ఆలేరు**

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, వారికి వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని ఆలేరు సీఐ యాలాద్రి హెచ్చరించారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వడంతో ర్యాష్ డ్రైవింగ్‌తో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రాణనష్టంతో కుటుంబాలకు, తల్లిదండ్రులకు తీరని శోకం మిగులుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు అన్ని పత్రాలు ఉంటేనే వాహనాలు నడపాలన్నారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎస్ఐ వినయ్ కుమార్, జర్నలిస్టులు ఎర్ర జాన్సన్ కుర్షిత్ పాషా, సిరిగిరి స్వామి, రవికుమార్, సాగర్, శ్రావణ్, ఉపేంద్ర చారి, మహేందర్, మధు, నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొలనుపాకలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**ప్రజావారధి/ఆలేరు**

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి రాజ్యాంగం అందించిన మహనీయుడు అంబేద్కర్ అని, రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ సమాన హక్కులు, చట్టాలు కల్పించారని కొనియాడారు. స్వాతంత్ర భారత నిర్మాణంలో ఆయన పాత్ర ఎంతో కీలకమని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కోసం మార్గదర్శకునిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాకమ్మ, యూత్ నాయకులు గడ్డం నాగరాజు, బల్లెపు సంపత్ కుమార్, బంగారయ్య వెంకటేష్, మాజీ ఎంపీపీ అశోక్, ఉప సర్పంచ్ విజేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, రాఘవాపురం మాజీ సర్పంచ్ రాంప్రసాద్, మోత్కూర్ ఐలయ్య, చాడ రాజు, రమేష్, మల్లయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.